2 వేల మందితో భద్రత ఏర్పాట్లు

మోహరించిన పోలీసు బలగాలు

న్యూస్‌టుడే - గుంటూరు నేరవార్తలు



ఎస్టీఎఫ్ బలగాల కవాతు

నగర, పురపాలక ఎన్నికల సందర్భంగా పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. ప్రతి ఓటరు శాంతియుత వాతావరణంలో ఓటు వేసేందుకు వీలుగా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. వారం రోజుల నుంచి 2 వేలమంది పోలీసులను రంగంలోకి దించారు. ఇందులో స్పెషల్ టాస్క్ బలగాలు, ఆర్మ్‌డ్ రిజర్వు ఫోర్స్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బలగాలు, టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసులు ఉన్నారు. ఈ బలగాలతో డీఎస్పీల ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలతో పోలీసు కవాతు నిర్వహిస్తున్నారు. పోలింగ్ వరకు ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

స్వేచ్ఛగా ఓటేయండి - ఎస్పీ వకుల్ జిందాల్

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ముందస్తు భద్రత చర్యలు తీసుకుంటున్నాం. 2 వేలమంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేశాం. అల్లర్లకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం. ప్రజలు స్వేచ్ఛగా ఓటేయడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నాం.

సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా

గుంటూరు నగరం, తెనాలి పట్టణంలో పోలింగ్ కేంద్రాలు 198. ఇందులో అత్యంత సమస్యాత్మకమైనవి 26, సమస్యాత్మకమైనవి 20 ఉన్నట్టు గుర్తించారు. వీటిపై ముందు నుంచే నిఘా ఉంచారు.

రూ.3000 కోట్లతో గుంటూరు అభివృద్ధి



రోడ్ షోలో కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్, లక్ష్మీ అపర్ణ, ఎమ్మెల్యే నసీర్, పిచ్చిరెడ్డి తదితరులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే : చెట్లు నాటేదెవరో.. నరికేదెవరో.. ప్రజలు గుర్తించి ఓట్లు వేయాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 1, 2, 75, 76 డివిజన్లలో మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీఅపర్ణ, కార్పొరేటర్ల అభ్యర్థులు కోట పిచ్చిరెడ్డి, షేక్ షహీనా, అంకం మాలిని, చేరెడ్డి నాగ క్రాంతి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం రోడ్ షో నిర్వహించారు. ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్‌తో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ.. ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. పెమ్మసాని మాట్లాడుతూ.. గుంటూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో రూ.3000 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. రూ.650 కోట్లతో ఆర్‌ఓబీలు, రూ.596 కోట్లతో అమృత్ మంచినీటి పథకం, రూ.74 కోట్లతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో అభివృద్ధి, బి.ఆర్ స్టేడియంకు రూ.14 కోట్లు, రైతుబజార్‌కు రూ.2 కోట్లు, మొండిగేట్‌కు రూ.8 కోట్లు, రూ.20 కోట్లతో ఆధునిక గ్రంథాలయం.. ఇలా భారీస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నందివెలుగు ఆర్వోబీ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. ఇంతకు మించిన అభివృద్ధి జరగాలంటే మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ, కార్పొరేటర్ అభ్యర్థులందర్నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటికే రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాబోయే మూడేళ్లలో ఇంతకు మించిన అభివృద్ధి చేస్తామన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. లక్ష్మీ అపర్ణ మాట్లాడుతూ.. ప్రజలు అమూల్యమైన ఓట్లను వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని విన్నవించారు. అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని ఆమె పేర్కొన్నారు.

కూటమి అభ్యర్థులంతా విజయం సాధించాల్సిందే

పట్టాభిపురం, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి కార్పొరేటర్ అభ్యర్థులు అందరూ తప్పకుండా విజయం సాధించాల్సిందేనని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం గార్డెన్స్‌లోని క్యాపిటల్ హోటల్‌లో కూటమి అభ్యర్థుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. తెదేపా, జనసేన, భాజపా అభ్యర్థులను పరిచయం చేసుకున్నారు. ప్రచార సరళి, అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలిచి, విజయ గర్వంతో నా దగ్గరకు రావాలని, భారీ మెజార్టీ సాధించిన వారికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. రెండున్నరేళ్లలో కూటమి ప్రభుత్వం గుంటూరు నగరంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో శ్రమించాలని సూచించారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అత్యధిక స్థానాలు కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. కొన్ని డివిజన్లలో వైకాపా నుంచి నామమాత్రపు పోటీ కూడా లేదన్నారు. పేరుకు మాత్రమే నామినేషన్ వేశారని విమర్శించారు. కూటమి అభ్యర్థుల తరపున తామంతా ప్రచారం చేస్తున్నామని వివరించారు. ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ.. అత్యధిక స్థానాలను కూటమి కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు. మేయర్ అభ్యర్థికి తిరుగులేని మెజార్టీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీఅపర్ణ, మాజీ మేయర్ కోవెలమూడి రవీంద్ర, తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, జనసేన నేత కిలారి రోశయ్య, భాజపా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ACHARYA NAGARJUNA UNIVERSITY
NAGARJUNA NAGAR-522510., Guntur District, A.P.

No. ANU/Engg. Sec./ Various Works / 2026-27. Date: 29.10.2026

'e-procurement' Short Tender Notice

The Registrar, ANU is inviting sealed tenders through **www.apeprocurement.gov.in** from the eligible contractors/firms for execution of various works (1). Providing Guard bars (Iron Gril) in second floor of newly constructed ladies hostel and (2). Construction of open platform at sports ground in ANU Campus.

Place: Nagarjuna Nagar Sd/- REGISTRAR

అంబ'టీ' అంగడి..!



టీ పెడుతున్న వైకాపా నేత రాంబాబు. చిత్రంలో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తదితరులు

గుంటూరు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ క్రమంలో గుంటూరు 40వ డివిజన్.. ఏటీ అగ్రహారంలో ఓ దుకాణంలో టీ తయారు చేసి.. ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు.

✧ అలాగే ఎక్స్ వేదికగా సెటైరికల్ ట్వీట్ చేశారు. కిలో బియ్యం ధర రూ.100కు చేరువవుతుందంటూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. **- న్యూస్‌టుడే, కలెక్టరేట్(గుంటూరు)**

జోరుగా ఎన్నికల ప్రచారం

పట్నంబజారు, మేడికొండూరు: మేడికొండూరు-1 ఎంపీటీసీ కూటమి అభ్యర్థి పాములపాటి రమాదేవి గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. కరపత్రాలు పంపిణీ చేసి ఓటు వేయాలని అభ్యర్థించారు. గుంటూరు నగరంలోనూ ఆయా పార్టీలు ప్రచారం చేశాయి. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నగరంలో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థిని పద్మావతి



మేడికొండూరులో ప్రచారం చేస్తున్న కూటమి ఎంపీటీసీ అభ్యర్థి పాములపాటి రమాదేవి, తెదేపా కార్యకర్తలు

'జనసేనకు కాదు.. కిలారికే వ్యతిరేకం'

ఆత్మీయ సమావేశంలో వెల్లడించిన తెదేపా నేతలు



జడ్పీటీసీ అభ్యర్థిని సుధా ప్రభావతిని పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: జనసేన పార్టీ, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన తెదేపా నేతలు, కార్యకర్తలు తెలిపారు. వైకాపా ప్రభుత్వ హయాంలో నాటి ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య తమపై దౌర్జన్యాలు చేసి అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారని వారు వాపోయారు. ప్రస్తుతం జనసేన పార్టీలో కొనసాగుతున్న ఆయనకు మాత్రమే తాము వ్యతిరేకమన్నారు. గురువారం పొన్నూరు తెదేపా కార్యాలయంలో జడ్పీటీసీ కూటమి అభ్యర్థి సుధా ప్రభావతి ఆత్మీయ సమావేశంలో తెదేపా నేతలు ఈ విధంగా వ్యాఖ్యలు చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో మన్నవ గ్రామ తెదేపా నాయకులు, కార్యకర్తలపై నాటి ఎమ్మెల్యే 42 కేసులు నమోదు చేయించారని గ్రామ తెదేపా పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి చింపిరయ్య గుర్తు చేశారు. దాడులు కూడా చేశారన్నారు. కూటమి బలపరిచిన అభ్యర్థుల ప్రచార పత్రాల్లో జనసేన నేత కిలారి వెంకట రోశయ్య ఫొటో పెట్టవద్దని కోరారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

బ్రాయిలర్ ధరలు (కిలో1 కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, రిటైల్ ధర - 162, చికెన్ విత్‌స్కిన్ - 251, చికెన్ స్కిన్‌లెస్ - 284.

కృష్ణా జిల్లాలో వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 251 చికెన్ స్కిన్‌లెస్ - 284.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, 159, 170 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

ఇంటి పేరు ఒక్కటే.. ఎన్నికల్లో ప్రత్యర్థులే..

దుగ్గిరాల, పెదనందిపాడు, న్యూస్‌టుడే: ఎంపీటీసీ ఎన్నికల్లో మూడు స్థానాల్లో ప్రత్యర్థులుగా నిలిచిన ఇద్దరి ఇంటి పేర్లు ఒక్కటే. దూరపు బంధువులు కూడా. ఎన్నికల్లో చెరో పార్టీ వైపు మొగ్గారు. దుగ్గిరాల-2లో తెదేపా తరపున తాడిబోయిన ఏడుకొండలు, వైకాపా నుంచి తాడిబోయిన వీరరాఘవయ్య పోటీ చేస్తున్నారు. కంఠంరాజుకొండూరులో కొక్కిలిగడ్డ కోటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేస్తుండగా.. కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు వైకాపా తరపున రంగంలో నిలిచారు. ఇద్దరి పేర్లు ఒకే ప్రాసలో ఉన్నాయి. వీరిద్దరి వయసు ఐదు పదులు దాటింది. కోటేశ్వరరావుకు 59 కాగా.. వెంకటేశ్వరరావుకు 54. నలుగురూ వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవనం సాగిస్తున్నారు. దీంతో ఓటు వేసేప్పుడు పార్టీ గుర్తునే ప్రధానంగా దృష్టిలో పెట్టుకుంటే సరిపోతుంది. ★ పెదనందిపాడు మండలం అన్నపర్రు ప్రాదేశిక నియోజకవర్గానికి సంబంధించి ఒకే ఇంటి పేరుతో అభ్యర్థులు బరిలో ఉన్నారు. తెదేపా అభ్యర్థిగా పల్లెపాగ పాపారావు, వైకాపా అభ్యర్థిగా పల్లెపాగ విజయమ్మ పోటీ పడుతున్నారు. పాపారావుకు విజయమ్మ వరుసకు వదిన కావడం గమనార్హం.

లోపాలు లేకుండా పరిషత్ ఎన్నికల ఏర్పాట్లు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : జిల్లాలో పరిషత్ ఎన్నికల ఏర్పాట్లను లోపాలు లేకుండా చేయాలని జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు ఆదేశించారు. గురువారం ఆయన జడ్పీ కార్యాలయం నుంచి డీడీవోలు, ఎంపీడీవోలతో సెల్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలతో పాటు స్ట్రాంగ్ రూంలను ఖరారు చేసి, కార్యాచరణ అందజేయాలన్నారు. ఈనెల 30న ఓపీవోలకు నిర్వహించనున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి పోలింగ్ విధులకు ఎంపిక చేసిన ప్రతి ఉద్యోగి హాజరయ్యేలా చూడాలన్నారు. వారి మొబైల్ ఫోన్లకు ఆర్డర్ కాపీలు పంపాలని.. ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ పత్రాలను డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలీస్ భద్రత మధ్య తరలించేలా చూడాలని జడ్పీ విభాగాల ఏవోలను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ 'ఎ' విభాగం పరిపాలన అధికారి ఎన్.నిర్మలభారతి, సిబ్బంది పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

CO- SAM (స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్) (డి.నెం.9-35, కావూరి టవర్స్, కామయ్య తోపు, కానూరు, విజయవాడ-520007). మొబైల్ నెం.: 6362844637 ఈ-మెయిల్: coandhrarec@pnb.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 03-12-2026
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేదీ: 03.12.2026, సాయంత్రం గం॥ 04.00ల లోపు

ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ భట్టు శివరామకృష్ణ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి భట్టు సరోజిని (సహ-ఋణగ్రహీత) మరియు శ్రీమతి భట్టు శ్రీ పద్మావతి (సహ-ఋణగ్రహీత) & 21246015002066

1) శ్రీ శివ రామకృష్ణ భట్టు, నివాసం: 8-212/ఎ, భార్గవ పేట, బాప్టిస్ట్ చర్చ్ దగ్గర, తెనాలి రోడ్, మంగళగిరి-522503. 2) శ్రీమతి భట్టు సరోజిని, భర్త: భట్టు ముసలయ్య, నివాసం: డి.నెం.8-212/ఎ, భార్గవ పేట, బాప్టిస్ట్ చర్చ్ దగ్గర, తెనాలి రోడ్, మంగళగిరి-522503. 3) శ్రీమతి భట్టు శ్రీ పద్మావతి, నివాసం: డి.నెం.8-212/ఎ, భార్గవ పేట, బాప్టిస్ట్ చర్చ్ దగ్గర, తెనాలి రోడ్, మంగళగిరి-522503.

బ్రాంచ్ ఆఫీస్: మంగళగిరి (212410)

సర్ఫేసి చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేదీ.: 02.07.2026

సర్ఫేసి చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద డిమాండ్ నోటీసు తేదీ.: 07.09.2026

లాంఛనాత్మక స్వాధీన తేదీ: తేది.07.09.2026

బకాయి : తేది.30-09-2026 నాటికి బకాయి రూ.18,05,377.72 పై + తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు.

తనఖా చేసిన సెక్యూరిటీ / ఆస్తి వివరాలు / యజమాను(లు) పేరు (తనఖా చేసిన ఆస్తి(లు): (తనఖాలో ఉన్న చరాస్తులు): రిజిష్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం.3781/1993, తేదీ: 22.09.1993 ద్వారా శ్రీమతి భట్టు సరోజిని, భర్త: భట్టు ముసలయ్య పేరిట ఉన్న సెక్యూరిటీ/ష్యూరిటీ ఆస్తి, మరియు 1) రిజిష్టర్డ్ MOD నెం.10363/2016, తేదీ: 15.09.2016 (హౌసింగ్ లోన్ - రూ.18,00,000) 2) రజిష్టర్డ్ MOD నెం.15457/2018, తేదీ: 04.08.2018 (OMLS - రూ. 8,75,000) ఆంధ్రప్రదేశ్-522503, గుంటూరు జిల్లా, మంగళగిరి, తెనాలి రోడ్డు, భార్గవ పేట, వార్డు నెం.8, డోర్ నెం.8-212ఎ, ఆర్.ఎస్.నెం.241, అసెస్‌మెంట్ నెం.1023004685 వద్ద 216 చ.గ.లు విస్తీర్ణం గల భూమి మరియు భవనము యావదాస్తినకు హద్దులు: తూర్పు: 3 చ.గ.లు వెడల్పు రోడ్డు-51.6 అ॥లు, పడమర: జి.పి.బాలమ్మ గారి స్థలము-49.6 అ॥లు, ఉత్తరం: ఉద్దంటి సీతా రామాంజనేయులు గారి ఇంటి స్థలము-39.6 అ॥లు, దక్షిణం: బి.కె.రత్నం గారి ఆస్తి-37 అ॥లు.

రిజర్వు ధర : రూ.59,50,000/- ధరావత్తు : రూ.5,95,000/-

బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తెలిసిన మేరకు ఋణభారముల వివరాలు : ఋణ భారములు ఏమి లేవు.

ఇ-వేలం నియమ నిబంధనలు :

1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై' విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని నదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.03-12-2026, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 27-10-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు



సూచనలు చేస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

నెహ్రూనగర్, ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. జిల్లాలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం తనిఖీ చేశారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా బారికేడ్లు ఏర్పాటు చేయించి వారిని క్యూలో పంపాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఇతరులు గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్‌హాలుల వద్ద భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల్లో ఎన్నికలకు సంబంధించిన కీలక సామగ్రి భద్రంగా ఉండేలా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూముల పరిసరాల్లో నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ఎస్పీ వెంట డీఎస్పీలు అళహరి శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, సీఐలు నారాయణస్వామి, చిరుమామిళ్ల వెంకట్ ఇతర అధికారులున్నారు.

గుండె పంపింగ్ పడిపోయిన బాలికకు పునర్జన్మ

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే : తేలు కుట్టడం వల్ల విష ప్రభావంతో గుండె పంపింగ్ సామర్థ్యం 32 శాతానికి పడిపోయి.. ప్రాణాపాయ స్థితికి చేరుకున్న బాలికకు గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) వైద్యులు సకాలంలో చికిత్స అందించి పునర్జన్మ ప్రసాదించారు. గురువారం జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ ఉషారాణి, వైద్య బృందంతో కలిసి సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ చికిత్స వివరాలు వెల్లడించారు. ప్రకాశం జిల్లా నరసయ్యపాలెం గ్రామానికి చెందిన ఓ బాలిక (15)కు ఈ నెల 22న తేలు కుట్టడంతో తీవ్రమైన ఆయాసం, గుండెదడకు గురైంది. పరిస్థితి విషమించడంతో ఈ నెల 23న గుంటూరు జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. జనరల్ మెడిసిన్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ పి.రామారావు పర్యవేక్షణలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ టి.విన్నీదయానా, డాక్టర్ వి.అనిల్‌కుమార్, పీజీ వైద్యులు, ఐసీయూ నర్సింగ్ సిబ్బంది.. ఇంటెన్సివ్ కేర్ చికిత్స అందించారు. ఈసీజీలు, ఎకో పరీక్షల ద్వారా గుండె పనితీరును అంచనా వేశారు. ఊపిరితిత్తుల్లో చేరిన నీటిని తొలగించి, చికిత్స అందించారు. గుండె పంపింగ్ సామర్థ్యం తిరిగి సాధారణ స్థితికి వచ్చేలా చేయడంతో.. ప్రాణాపాయం తప్పినట్లయింది. ఈ చికిత్సకు ప్రైవేటు వైద్యశాలల్లో రూ.లక్షల్లో ఖర్చు అయ్యేవని.. ఇక్కడ పూర్తి ఉచితంగా అందించామని సూపరింటెండెంట్ వెల్లడించారు. బాలిక పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. సకాలంలో స్పందించి వైద్యం అందించిన సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ రామారావు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ వైద్యులను, నర్సింగ్ సిబ్బందిని ఆయన అభినందించారు. తేలు కుట్టిన వెంటనే ఆలస్యం చేయకుండా బాధితులను ఆసుపత్రికి రావాలని డాక్టర్ రామారావు ప్రజలకు సూచించారు. నాటు వైద్యంతో కాలయాపన చేయవద్దని ఆయన పేర్కొన్నారు. బాలిక కుటుంబ సభ్యులు, వైద్య బృందం పాల్గొన్నారు.

ఈనాడు


దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

జనసేనలో చేరిన 50 కుటుంబాలు



పార్టీలో చేరిన వారితో జనసేన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

పాతగుంటూరు, న్యూస్‌టుడే: పాతగుంటూరులోని 13వ డివిజన్ కూటమి అభ్యర్థి కూరాకుల పెద్ద శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని సుమారు 50 మైనార్టీ కుటుంబాలకు చెందిన వారు జనసేనలో చేరారు. వెంకటేశ్వరరావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, ఆంజనేయులు, ఫజుల్, మున్నా, శ్యామ్, ఫణిశర్మ, అశోక్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ సమయాల్లో మార్పు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సోమవారం నుంచి తరగతి సమయాలను మార్చనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం అధికారులు ఇప్పటికే ఏఎన్‌యూలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు చేశారు. దీంతో అక్కడ తరగతులు జరగడం లేదు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి కూడా క్లాసులు జరిగేలా చర్యలు చేపట్టారు. విశ్వవిద్యాలయంలోని మిగిలిన కళాశాలలో ఉన్న ఖాళీ గదులను ఇంజినీరింగ్ విద్యార్థులకు కేటాయించారు. ఫార్మసీ, ఆర్ట్స్, సైన్స్, న్యాయ విభాగం, వ్యాయామ కళాశాలల్లో ఇంజినీరింగ్ క్లాసులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్ట్స్, సైన్స్ విభాగం విద్యార్థులకు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, ఇంజినీరింగ్ విద్యార్థులకు మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు. ఈ సమయాలకు అనుగుణంగా గ్రంథాలయ సమయాల్లోనూ మార్పులు చేయడం జరిగింది.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

30, 31 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్

పరిషత్ ఎన్నికల సిబ్బందికి అవకాశం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల ఎన్నికలు, కౌంటింగ్ విధులకు హాజరయ్యే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి సి.ఎం.సాయికాంత్ వర్మ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 30, 31వ తేదీల్లో జిల్లాలోని మండల పరిషత్ కార్యాలయాల్లో ఓటు హక్కు వినియోగించుకునే సదుపాయం కల్పించామన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది ఆయా మండలాల రిటర్నింగ్ అధికారిని సంప్రదించి, పోస్టల్ బ్యాలెట్‌ను పొందాలని కోరారు. ★ గుంటూరు డివిజన్‌కు చెందిన మండలాల రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాళ్లను నంబూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో, తెనాలి డివిజన్‌కు చెందిన రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాళ్లను వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ తెనాలిలో ఏర్పాటు చేసినట్లు వివరించారు.

మండలాల వారీగా పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వివరాలు..

మండలం	పంపిణీ కేంద్రం
గ్రామీణ గుంటూరు	మండల పరిషత్ కార్యాలయం, గ్రామీణ గుంటూరు
మేడికొండూరు	జడ్పీ ఉన్నత పాఠశాల, మేడికొండూరు
పెదకాకాని	మండల పరిషత్ కార్యాలయం, పెదకాకాని
పెదనందిపాడు	జడ్పీ ఉన్నత పాఠశాల, పెదనందిపాడు
ఫిరంగిపురం	మార్నింగ్ స్టార్ డిగ్రీ కళాశాల, ఫిరంగిపురం
ప్రత్తిపాడు	మండల పరిషత్తు కార్యాలయం, ప్రత్తిపాడు
వట్టిచెరుకూరు	జడ్పీ ఉన్నత పాఠశాల, వట్టిచెరుకూరు
చేబ్రోలు	మండల పరిషత్తు కార్యాలయం, చేబ్రోలు
దుగ్గిరాల	జడ్పీ ఉన్నత పాఠశాల (బాలురు) దుగ్గిరాల
కాకుమాను	ఏఆర్ఆర్ జూనియర్ కళాశాల, కొల్లిపర
పొన్నూరు	చింతలపూడి ఇంజినీరింగ్ కళాశాల, చింతలపూడి
తెనాలి	ఎస్ఆర్ఎస్ఎం బాలుర ఉన్నత పాఠశాల, తెనాలి

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph. 81422 92071.

FINANCIAL SERVICES

లేక్ ల్యాండ్ CO. అన్ని ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ నుండి ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్ 8961920779

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

చిలకలూరిపేట సుభానినగర్ మొదటి లైన్లో 5.75 సెంట్ల డబల్ స్టైయిర్ బిల్డింగ్ అమ్మబడును. కాంటాక్ట్ 9603054262.

JOBS

Amaravati Roofings (JSW Roofing Sheets Distributor, Required Field Sales Executives in Guntur Dist. Minum 2 Yrs. Exp. ✆ 81868 80555.

Kotak Bank Job Opportunity Seminar. RTD, VRS, 45 Age Above. House Wifes Wanted. Free Registrations. ✆ 83175 95259.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Junior / Senior Accountantగా పనిచేయుటకు పురుషులు కావలెను. విద్యార్హతలు: B.Com / M.Com, M.S. Office, వయస్సు: 30 to 45 సంవత్సరముల మధ్య ఉండవలెను. వివరాలకు సంప్ర: 8978480429.

ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F అభ్యర్థులు కావలెను. జీతం 10-15k, టీచర్స్, రిటైర్డ్ ఉద్యోగులు, LIC ఏజెంట్స్, గృహిణులు సంప్ర : 6304373193

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 11000/- నుండి 12000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ, వయస్సు: 20 సంవత్సరముల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు: 9100024059.

MS ఇన్‌ఫ్రా డెవలపర్స్ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 12,000/- నుండి 30,000/- వరకు శాలరీ కలదు. 8019630632.

గోరంట్ల, గుంటూరు పరిసరాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (జీ: 12k - 14k) 63044 07938.

వాచ్‌మెన్ ఫ్యామిలీతో కావలెను. నారాకోడూరులోని మిల్లునకు ఆసక్తిగల వారు సంప్ర॥ వసతి కలదు. ఆకర్షణీయమైన జీతం. 99668 85858.

గుంటూరు, బృందావన్ గార్డెన్స్ 3 వలైను, గంగయ్యగారి మిలటరీ హోటల్ నందు పనిచేయుటకు కంప్యూటర్ అనుభవం గల లేడి క్యాషియర్ & వెయిటర్స్ కావలెను. అనుభవంబట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 8074829846, 9573259993.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032

ఆఫీస్ అడ్రస్ : జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైను, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) ప్రకారం పూర్వం **శ్రీరాం సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF)** అని పిలువబడే ప్రస్తుత **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ క్రింద పేర్కొన్న **ఋణగ్రహీతకు** క్రింద పేర్కొన్న బకాయి సొమ్ము చెల్లించవలసినదిగా క్రింద తెలిపిన తేదీన డిమాండు నోటీసు జారీచేసియున్నారు.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.27-10-2026 న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :

1) చలవాది శంకర్, తండ్రి : మోహనరావు, వయస్సు: 33 సం॥లు, వృత్తి: శ్రీ కార్తికేయ జువెల్లర్స్, **నివాసం:** హౌస్ నెం.9-163, తూర్పు బజార్, గోరంట్ల, గుంటూరు జిల్లా-522034.

2) చలవాది కోటేశ్వరరావు, తండ్రి: మోహనరావు, వయస్సు: 49 సం॥లు, వృత్తి:, **నివాసం:** హౌస్ నెం.9-163, తూర్పు బజార్, గోరంట్ల, గుంటూరు జిల్లా-522034.

3) అమరావతి శరభలింగం, తండ్రి: ఆంజనేయులు, వయస్సు: 43 సం॥లు, వృత్తి: సౌత్ సెంట్రల్ రైల్వే, గుంటూరు నందు ఎ.యస్.యం, **నివాసం:** హౌస్ నెం.3-28-17/4, 28 బ్లాక్, 3-24-1 నుండి 3-28-18/53-7, సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ఉత్తరం వైపు హాల్, బి.ఆర్. గ్రాండ్, గుంటూరు జిల్లా-522034.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము రూ.29,17,842/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల నలభైరెండు రూపాయలు మాత్రమే)

లోన్ అకౌంట్ నెంబరు : GUNBRTF1209290003

డిమాండ్ నోటీసు తేది : 15-04-2026.

స్థిరాస్తుల వివరములు

మీలో చలవాది శంకర్ గారి పేరున గల ఆస్తి వివరములు: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతీ ఏరియా, గోరంట్ల గ్రామం, డి.నెం.376/5 నందలి ఎ.0.25 సెంట్లు, అందులోని ఎ.0.12½ సెంట్లు లేదా 605 చ॥గ॥లకు తూర్పు వైపున గల 505 చ॥గ॥లు లేదా 422.23 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఒంటెద్దు సాంబిరెడ్డి యొక్క భూమి-83.9 అ॥లు, **దక్షిణం:** రోడ్డు-43.1 అ॥లు, **పడమర:** బొమ్మిడి కోటేశ్వరరావు యొక్క స్థలం-72.7 అ॥లు, **ఉత్తరం:** కతిరమళ్ళ లక్ష్మమ్మ యొక్క ఆస్తి-73.2 అ॥లు.

పైన తెలిపిన హద్దుల మధ్య 505 చ॥గ॥లు లేదా 422.23 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీ స్థలము మాత్రమే. (ఈ ఆస్తి కొరాటెపాడు ఎస్.ఆర్.ఓ నందలి దస్తావేజు నెం.16/2012 కు అనుబంధంగా ఉంటుంది)

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(యస్‌యఫ్‌యల్)** అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

తేది : 27-10-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : గుంటూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్